# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 25, మార్చి 2023 8 పేజీలు


## బాసర ఆలయ పున:నిర్మాణానికి శ్రీకారం



2 లో..

- భూమిపూజలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త : బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు అంకురార్పణ జరిగింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.



# ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

2 లో..

-మోడి అమిత్ షా కుట్రలో భాగమే రాహుల్ గాంధీ బహిష్కరణ...

-9నెలలు ఆగండి మన ప్రభుత్వమే - సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

శుక్రవారం రోజున భట్టి విక్రమార్క పాదయాత్ర 9వ రోజుకు చేరుకుంది. కెరిమెరి మండలం ధనోర గ్రామం నుండి పాదయాత్ర మొదలైంది శివ గూడా, గొయ్‌గాం గ్రామాల గుండా కొనసాగింది. వెళ్లిన ప్రతిచోట మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో స్వాగతం పలికారు.

# అభివృద్ధిలో దూసుకెళ్తున్న గ్రామం

వివరాలు 2 లో..



ఖానాపూర్, ప్రభాతవార్త : సర్పంచ్ ఒక మహిళ, ఎంపిటిసి ఒక మహిళ, పంచాయతీ కార్యదర్శి ఒక మహిళ అదే విధంగా వార్డు సభ్యుల్లో కొందరు మహిళలు అయినను వెనకడుగు వేయకుండా జిల్లాకే ఆ గ్రామాన్ని ఆదర్శంగా చేసి 2021లో ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా, 2022 సంవత్సరంలో ఉత్తమ గ్రామంగా అవార్డు అందుకుని, నేడు జాతీయ ఉత్తమ గ్రామంగా వరుసగా మూడవసారి అవార్డుకి ఎంపిక అయి జిల్లాకే ఆదర్శంగా తమ గ్రామాన్ని నిలుపుతున్నారు.

- వరుసగా మూడవసారి ఉత్తమ గ్రామంగా లింగాపూర్
- నేడు జాతీయ ఉత్తమ గ్రామంగా అవార్డు అందుకోనున్న గ్రామ సిబ్బంది
- మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామం

## క్షయవ్యాధి నిర్మూలనకు కంకణ బద్ధులం కావాలి

2 లో..




అవగాహనతోనే క్షయవ్యాధి నిర్మూలన -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

అవగాహనతోనే క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలన చేయడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిబి పై అవగాహన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి హాజరయ్యారు.

## మోడల్ వెదురు సాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్

2 లో..

ముధోల్, ప్రభాతవార్త .. ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ ఉధ్యానవన శాఖ నర్సరీలో సాగు చేస్తున్న మోడల్ వెదురు సాగును జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ నర్సరీలో 20 ఎకరాలలో సాగుచేస్తున్న మోడల్ వెదురు క్షేత్రాన్ని తిరిగి పరిశీలించారు. ట్రిటెడ్ బంబుకి సంబంధిత ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి పంపాలని సంబంధిత ఉద్యానవన అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తుకారాం, ఆర్ఐ అభిమన్యు, పాల్గొన్నారు.





## సినీ ఫక్కీలో రూ.20 లక్షల గంజాయి పట్టివేత

2 లో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : గట్టు చప్పుడు కాకుండా గంజాయిని తరలిస్తు సొమ్ముచేసుకుంటున్న గంజాయి ముఠాను శుక్రవారం రోజు పోలీసులు సినీ ఫక్కీలో పథకం ప్రకారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దిలావర్‌పూర్ టోల్ ప్లాజా వద్ద అక్రమంగా హోండాసిటీ ఏపి 09 బిబి 0459 నెంబర్ గల కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.20 లక్షల విలువ చేసే గంజాయిని దిలావర్‌పూర్ పోలీసులు పట్టుకున్నారు.

# అభివృద్ధిలో దూసుకెళ్తున్న గ్రామం

**మొదటిపేజీ తరువాయి :** గ్రామ అధికారులు. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామం ఒకప్పుడు అస్తవ్యస్థంగా ఉన్న గ్రామం, కానీ ఇప్పుడు ప్రగతిలో పరవళ్లు తొక్కుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతితో ఒక్కో అభివృద్ధి పనిని పూర్తి చేసుకుని చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. స్వచ్ఛతకు పుట్టినిల్లుగా నిలుస్తున్న లింగాపూర్ గ్రామం, తన రూపురేఖలు మారి కొత్తందాలనఉ సంతరించుకున్నది. ఊహించని అభివృద్ధి జరుగడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పంచాయతీ ట్రాక్టర్‌తో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడంతో పాటు ప్రతీ వీధిని శుభ్రం చేసి చెత్తనంతా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. తరలించిన చెత్తను సేంద్రియ ఎరువుగా తయారుచేసి హరితహారం మొక్కలకు వినియోగిస్తున్నారు. గ్రామంలోని ప్రతీ వీధిలో సీసీ రోడ్లనఉ నిర్మించడంతో ఏ వీధి చూసినా పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. సాయంత్రం వేళ చిన్న పెద్ద అందరూ ఎంతో సరదాగా సమయాన్ని గడపడానికి రెండు పళ్లె ప్రకృతి వనాలు, ఒక గ్రీన్ పార్క్, ఒక బృహత్ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు పాఠశాలలు సందర్శిస్తూ, మన ఊరు మనబడి ద్వారా ఎంపిక కాబడి ప్రభుత్వం నుంచి విద్యార్థులకు డెస్క్ బెంచీలను అందించేలా కృషి చేశారు. ప్రతీ వీధిలో విద్యుత్ దీపాలనఉ వేయడం వల్ల రాత్రి వేళల్లో జిగేల్ మంటున్నాయి. మురుగు కాల్వలను నిత్యం శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు మందులను చల్లుతున్నారు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల అమర్చిన రోడ్డు నంబర్లతో కొత్తగా వచ్చి వెళ్లే వారికి ఆ రోడ్డు నంబర్లు స్వాగతం పలుకుతున్నాయి.

**– ప్రగతి పనులు :**

గ్రామంలో ప్రగతి పనులు పరవళ్ల తొక్కుతున్నాయి. గ్రామంలో సుమారు 3500 కు పైగా జనాభా ఉంటుంది. సుమారుగా రూ.24 లక్షలతో రైతువేదిక, రూ.12 లక్షలతో వైకుంఠదామం, రూ.2 లక్షలతో కంపోస్టు యార్డు, గ్రామపంచాయతీ నుంచి రూ.5 లక్షలతో పల్లె ప్రకృతి వనం పనులు చేపట్టారు. నర్సరీలో వివిధ రకాల 11 వేల మొక్కలను పెంచుతున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనంలో 15 రకాలకు చెందిన 1100 మొక్కలనఉ పెంచుతున్నారు. గ్రామ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు.

**– గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాం – ఆకుల బాలవ్వ, సర్పంచ్ లింగాపూర్**



ఒక్కో అభివృద్ధి పనిని పూర్తి చేసుకుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాం. సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించాం. వైకుంఠ దామం, డంపింగ్ యార్డు నిర్మాణాలను పూర్తి చేసి వినియోగించు కుంటున్నాం. పల్లె ప్రకృతి వనం నిర్మాణంతో పల్లెకు కొత్తందం వచ్చింది. ఎమ్మెల్యే, పంచాయతీ పాలకులు, తన కుమారుడు ఆకుల లచ్చన్నల సూచనలు, గ్రామస్థుల సహకారంతో మరింత గ్రామాభివృద్ధికి కృషిచేస్తా.

**– పారిశుద్యంపై పక్కా చర్యగలు – కుమ్మరి రంజిత్, ఉప సర్పంచ్, లింగాపూర్**



నిత్యం పంచాయతీ ట్రాక్టర్‌తో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం. చెత్తనంతా సేంద్రియ ఎరువుగా తయారుచేసి హరితహారం మొక్కలకు వినియోగిస్తున్నాం. వందశాతం మరుగు దొడ్లను నిర్మించడంతో స్వచ్ఛ గ్రామంగా మారింది.

## బాసర ఆలయ పున: నిర్మాణానికి శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి :** సరస్వతి అమ్మవారి గర్భాలయ పున: నిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో కలిసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.8 కోట్ల వ్యయంతో ఆలయ పరిసరాల్లో విశ్రాంతి భవనాలు, తదితర పనులు చేపట్టగా, రూ.22 కోట్లతో ప్రస్తుతం ఉన్న గర్భాలయాన్ని కృష్ణ శిలలతో అత్యద్భుతంగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి విజయరామారావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## క్షయవ్యాధి నిర్మూలనకు
# కంకణ బద్ధులం కావాలి

**మొదటిపేజీ తరువాయి :** అవగాహనతోనే క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలన చేయడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ



సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిబి పై అవగాహన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి హాజరయ్యారు. ముందుగా క్షయవ్యాధి నివారణ కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం హిందూ సేవా సమాజ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు టీబి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందించిన ఐదు పౌష్టికాహార కిట్లను టిబి విజేతలకు కలెక్టర్అందజేశారు. అనంతరం వైద్యులు, మెడికల్ కళాశాల విద్యార్థులు చేపట్టిన టీబి నివారణ చైతన్య ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. జిల్లాలో 17 హెల్త్ ప్రైమరీ సెంటర్లు, పట్టణ సామాజిక కేంద్రాలు, ఐదు ట్రీట్‌మెంట్ యూనిట్లలో క్షయ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 183 క్షయ వాధ్యిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని వీరికి పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం ప్రతినెల రూ.500/- ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహనతో వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, వైద్య కళాశాల విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



**మొదటిపేజీ తరువాయి :** వీర తిలకం దిద్ది దిగ్విజయంగా పాదయాత్రను పూర్తి చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలు తమ యొక్క సాధకబాధకాలను సీఎల్పీ నేతతో మొరపెట్టుకున్నారు. గ్యాస్ ధరను పెంచేశారు. త్రాగునీరు సరిగా అందడం లేదు, అడవిలోకి వెళ్లి కట్టెలు తెచ్చుకుందాం అన్నా అటవీ అధికారులు రానివ్వడం లేదు అని మహిళలు చెబుతూ ఉంటే వారిని ఓదారుస్తూ, ప్రతి చోట సమస్యలు వింటూనే వారి కష్టసుఖాలను తెలుసు కుంటూనే వారికి హామీ ఇస్తూ ముం దుకు సాగారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారని, నియంత పాలన కొనసాగిస్తున్నారని ఇది ఎంతో కాలం కొనసాగదని 9నెలలు ఆగండి మన ప్రభుత్వమే వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తాం అని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లేనని 9ఏళ్లుగా ఒక ఇల్లు కూడా రాలేదని, ఇల్లున్ని కూలిపోతున్నాయని అక్కడి గ్రామాల ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతూ మోడీ అమిత్ షాలే కుట్ర పన్ని ఆయనను పార్లమెంట్ నుండి డిస్మిస్ చేయించారని ఆరోపించారు. ఇది సరైన పద్దతి కాదని ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని ఆయన అన్నారు. వీరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వాటికి వెరవదని భట్టి హెచ్చరించారు.

## నిరుద్యోగ మహాధర్నాను
# జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లో జరుగనున్న నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయాలని బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. పేపర్ లీకేజీతో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, వారికి అండగా బిజెపి నిలిచి పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. మా ఉద్యోగాలు మాకు కావాలని నిరుద్యోలుకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని, మంత్రి కెటిఆర్‌ను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్‌తో తలపెట్టిన నిరుద్యోగుల ధర్నాను జయప్రదం చేయాలని, ఇందుకు పెద్దపల్లి నియోజక వర్గం నుంచి యువకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## సినీ ఫక్కీలో రూ.20 లక్షల
# గంజాయి పట్టివేత



**మొదటిపేజీ తరువాయి :**దిలావర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన షేక్ ఆరిఫ్, మహమ్మద్ అన్వర్, రావుఫ్‌లు అనే ముగ్గురు స్నేహితులు గతంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడి చంచల్‌గూడ జైలులో జైలు శిక్షను అనుభవించారని తెలిపారు. వీరు ఒకరిస్సా నుంచి మహమ్మద్ అబ్దుల్ కోకన్, అమిత్ భద్రాచలం వచ్చి అక్కడ గంజాయిని అమ్ముతారని ముగ్గురు స్నేహితులు తెలుసుకున్నారని, దీనికోసం ఓ ప్రణాళిక రచించుకుని పథకం ప్రకారం హోండా సిటీ కారులో డిక్కీ భాగంలో సగం వరకు వెల్డింగ్‌తో మెటల్‌షీట్‌ను తయారుచేసుకుని సీటుకిందిభాగంలో ఖాళీ ప్రదేశం ఉంచి అందులో గంజాయిని పెట్టుకుని వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు.



ముగ్గురు స్నేహితులు భద్రాచలంలో వారిని కలుసుకుని 90 కిలోల గంజాయిని కొన్నారని, అక్కడి నుంచి మహారాష్ట్రలోని నాందేడ్‌కు బయలుదేరారని డీఎస్పీ తెలిపారు. దిలావర్‌పూర్ ఎస్సై గంగాధర్ తన సిబ్బందితో దిలావర్‌పూర్ టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నేరస్థులు టోల్‌ప్లాజా వద్ద పోలీసులను చూసి పరారయ్యారు. దీనిని గమనించిన పోలీసులు గంజాయి ముఠా పారిపోతుండగా ఇద్దరు వ్యక్తులను ఆరిఫ్, అన్వర్‌లను పట్టుకున్నారని వెల్లడించారు. దీంతో కారులో తనిఖీ చేయగా డిక్కీభాగం తక్కువగా సగభాగానికి కనిపించడంతో అనుమానం వచ్చి రాడ్‌తో మెటల్‌షీట్‌ను తొలగించగా అందులో 26 గంజాయి ప్యాకెట్ల బరువు దాదాపు 90 కిలోల ఉంటుందని అన్నారు. దీని విలువ 18 లక్షల వరకు ఉంటుందని, హోండాసిటీ కారును, 90 కిలోల గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనంచేసుకోవడం జరిగిందని డీఎస్పీ జీవన్‌రెడ్డి వివరించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో పట్టుకుంటామని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడి
## దిష్టి బొమ్మ దహనం

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని ఎస్ఆర్‌ఎస్పీ కెనాల్ పై కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి ప్రధాని మోడి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన జీవోను భారతీయ జనతాపార్టీ కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# నిరుపేదల ఆకలి బాధలను చూడలేను

## - మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఎం.ఆంజనేయులు



*లోకేశ్వరం, ప్రభాతవార్త :*

నిరుపేదలు ఆకలితో అలమటిస్తుంటే చూడలేనని, అక్కడక్కడ ఎవరూలేని అనాధలు, అభాగ్యులు ఒక్కపూట తిండికోసం పడుతున్న తిప్పలను, బాధలను తీర్చాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఎం.ఆంజనేయులు అన్నారు. లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మానాన్న ఫౌండేషన్, భైంసా పుడ్‌బ్యాంక్ చైర్మెన్ ఎం.ఆంజనేయులు తన ఇంటివద్ద అన్నం, పప్పులను వండించి భైంసా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 250 మంది అనాధలు, అభాగ్యులకు, నిరుపేదలకు అన్నప్రసాదం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల కిందట నా ప్రయాణంలో జిల్లా వ్యాప్తంగా నా అనేవారు లేని అనాధలు, అభాగ్యులు ఆహారం కోసం చెత్తకుండీల వద్ద ఆహార అన్వేషణ, దుకాణాల సముదాయాల వద్ద అన్నం తినలేదని, ఆకలిగా ఉందని బిక్షాటనలను చేయడం చూసి తన గుండె తరుక్కు పోయిందన్నారు. అప్పుడే నా వంతుగా ఏదైనా చేయాలని సంకల్పించి మా అమ్మానాన్న ఫౌండేషన్ స్థాపించి కొందరు దాతల సహకారంతో పేదవారికి ఆహారం, దుస్తువులనఉ వితరణ చేస్తున్నానని, మరికొందరు దాతలు సహకరించినట్లయితే తనవంతు సేవలను విస్తరిస్తానని తదితర విషయాలను పేర్కొన్నారు.

# ఉత్తమ సర్పంచ్‌లకు అవార్డులు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

సారంగాపూర్ మండల గ్రామపంచాయతీల్లో చేపడుతున్న పనులు, సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉత్తమ పురస్కారాలు అందజేసింది. గ్రామపంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులు, సేవలపై ఆన్‌లైన్ ద్వారా వివరాలు పంపించగా పోస్టల్ ద్వారా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పేరిట పురస్కారాలు ప్రశంసాపత్రాలను పంపించింది. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పురస్కారాలను అందుకున్నారు. ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్పంచ్‌లు, కార్యదర్శులకు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలను అందజేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకు 19 గ్రామపంచాయతీలకు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు లభించాయి. ఈ కార్యక్రమంలో అడెల్లి పోచమ్మ దేవాలయ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి పతాని రాధ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపిడివో సరోజ, ఎంపివో తిరుపతి రెడ్డి, ఏపివో లక్ష్మారెడ్డి, 32 గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా కె.రవీంధర్ బాధ్యతలు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా కె.రవీంధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముధోల్ మండల డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహించారు. బదిలీపై సారంగాపూర్ మండలానికి వచ్చారు. నూతన డిప్యూటీ తహసిల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మండలంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని రవీంధర్ తెలిపారు.

# ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డులు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఎంపిపి రామేశ్వర్‌రఎడ్డి అన్నారు. నిర్మల్ రూరల్ మండలంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలకు ఎంపికైన గ్రామపంచాయతీలకు శుక్రవారం రోజు అవార్డులు అందజేశారు. ప్రజలకు తాగునీటి సరఫరా, హరితహారం స్వచ్ఛభారత్ తదితర అంశాల్లో మండలంలోని చిట్యాల్, కొండాపూర్, ఎల్లపల్లి, నీలాయిపేట్, న్యూముజ్గి, కౌట్ల(కె)లు ఎంపికయ్యాయి.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

*ముధోల్, ప్రభాతవార్త :*



ప్రపంచ క్షయ దినోత్సవంను పురస్కరించుకుని క్షయ నివారణకు అంకిత భావంతో విశేషంగా కృషి చేస్తున్న అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు ఉత్తమ సేవలకు గాను శుక్రవారం రోజు జిల్లా వైద్య అధికారి ధన్‌రాజ్, ప్రాజెక్టు ఆఫీసర్ డా.రవీంధర్‌రఎడ్డి, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసర పిహెచ్‌సి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ దత్తురాం, ఏఎన్ఎం విజయ, ముధోల్ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, ఆశా కార్యకర్త నిరూప, డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

# మన ఊరు మనబడిలో తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ

*కుభీర్, ప్రభాతవార్త :*



కుభీర్ మండలంలోని కస్రా గ్రామంలో మన ఊరు మనబడిలో తహసిల్దార్ బి.విశ్వంబర్ ఆకస్మికంగా తనిఖీ చేశారకు. ఈ సందర్భంగా ఆయన మండల విద్యాధికారి చంద్రకాంత్, ఉపాధ్యాయురాలితో మాట్లాడుతూ ఎండాకాలము ఎండలు భగ్గుమంటున్నాయని, మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు సమయానికి భోజనం పెట్టి సమయానికి సెవలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడం వలన పిల్లలకు దాహం బాగా వేస్తుందని, తాగునీరు ఎట్టి పరిస్థితుల్లో సమస్యగా ఉండకూడదన్నారు. మండల విద్యాధికారితో మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు ఉండాలని చెప్పారు. విద్యార్థులకు పాఠాలు ముగిసిన వెంటనే ఎవరి ఇంటికి వారు వెళ్లి మధ్యాహ్నం సమయంలో చదువుకోవాలని ఎండలో బయట తిరగవద్దన్నారు.

# నర్సరీని పరిశీలించిన ప్రత్యేక అధికారి

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో గల నర్సరీ, వైకుంఠ దామాన్ని శుక్రవారం ప్రత్యేక అధికారి అంబాజీ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీని పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా అధికారులకు రిపోర్టు ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో అమీర్‌ఖాన్, సర్పంచ్ సంగీత మరిబా, ఏపివో శిరీష తదితరులు ఉన్నారు.

నిర్మల్ వార్త



# క్షయ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండండి

## - ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సాయి సువర్ధన్

*ముధోల్, ప్రభాతవార్త :*




క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సాయి సువర్ధన్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ప్రపంచ క్షయ దినోత్సవంను పురస్కరించుకుని రాబర్ట్ కోచ్ చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించారు. అనంతరం రబీంద్ర పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వైద్యులు సాయి సువర్ధన్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్ మాట్లాడుతూ రెండు వారాలపాటు విడువని దగ్గుతో పాటు బరువు కోల్పోవడం వంటి లక్షణాలతో బాధపడేవారు ఖచ్చితంగా టీబీ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్సతోపాటు నెల రూ.500లు అందించడం జరుగుతుందని వెల్లడించారు. సరైన చికిత్స తీసుకుంటే రోగం నుంచి పూర్తిగా కోలుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ లాలయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, రబీంద్ర పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో రాణించిన నవాబ్‌పేట్ యువకుడు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన మర్రిపల్లి వెంకటేష్ అనే యువకుడు జాతీయ స్మాష్ రాకెట్ ఛాంపియన్‌షిప్‌లో రాణించాడు. స్మాష్ రాకెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి స్మష్ రాకెట్ ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు అవార్డును అందజేశారు. ఈ అవార్డు వచ్చినందుకు స్మాష్ రాకెట్ రాష్ట్ర సెక్రటరీ పులి మధుతో పాటు గ్రామస్థులు మండల వాసులు అభినందించారు. మర్రిపల్లి వెంకటేష్ జాతీయస్థాయిలో రాణించడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*



లోకేశ్వరం మండల కేంద్రంలో శుక్రవారం రోజు వరల్డ్ టీబీ డేను పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఆశా కార్యకర్తలు వరల్డ్ టీబీ డే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజశ్విని, సందీప్, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఆశా వర్కర్లు నంద, గోదావరి, మమత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# నేటి నిరుద్యోగ ర్యాలీకి తరలి రావాలి

**-బిజేపి బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో శనివారం రోజున ధర్నా చౌక్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల ర్యాలీ ధర్నా కార్యక్రమానికి ప్రజలు, బిజేపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి రావాలని బిజేపి బెల్లంపల్లి గౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పిఎస్సి ప్రశ్న పత్రాలు లీకేజీపై పోరాడుతున్న బిజేపి రాష్ట్ర అధ్యక్షుని పై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందన్నారు. పేపర్ల లీకేజీకి కారణమైన మంత్రి కేటిఆర్‌ను ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని అనేక పరీక్షల ప్రశ్న పత్రాలు లీకేజీ చేస్తూ సిఎం కేసిఆర్ లీకేజీల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆయన అన్నారు. చిన్న ఆరోపణలతో మాజీ ఉపముఖ్యమంత్రి తాటి కొండ రాజయ్య, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌లను బర్తరఫ్ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన కొడుకు కేటిఆర్‌ను ఎందుకు బర్తరఫ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సబ్బని రాజనర్సు, మహిళ టౌన్ ప్రెసిడెంట్ దార కళ్యాణి, నాయకులు ముత్తునూరి నాగరాజు, సుదర్శన్ గౌడ్, గడ్డం నరేష్, రాజేష్, బాసబోయిన యుగేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాలో సింగరేణి క్వాటర్లు అమ్మబడును

మందమర్రి, ప్రభాతవార్త

బీఎస్పీ పార్టీ మందమర్రి ఏరియాలో సింగరేణి గనులు మూతపడడంతో చాలా మంది కార్మికులు రిటైర్డ్ అవ్వడంతో మందమర్రి ఏరియాలో ఉన్నటువంటి కొంతమంది కార్మికులు వేరే గనులకు బదిలీపై వెళ్లడంతో సింగరేణి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వాటర్లపై రాజకీయ నాయకుల కన్ను పడిందని రాజకీయ నాయకులు సింగరేణి అధికారులు కుమ్మక్కై మందమర్రి ఏరియాలో సుమారుగా 800 క్వాటర్లను అమ్ముకున్నారని ఒక్కొక్కొ రాజకీయ నాయకులు నాయకురాలు



సుమారుగా ఒక్కొక్కరు ఒకటి నుంచి ఐదు క్వాటర్ల వరకు కబ్జాలు చేసి తమ ఆధీనంలో ఉంచుకొని అమ్ముకుంటున్నారని ఇది తెలిసి కూడా సింగరేణి అధికారులు వారిని కానీ క్వాటర్లలో అక్రమంగా ఉంటున్న వారిని కానీ ఏమీ అనడం లేదని స్థానిక మందమర్రి జియం రాజకీయ నాయకులకు భయపడుతున్నాడని అదే అదునుగా భావించి రాజకీయ నాయకులు విచ్చలవిడిగా క్వాటర్లను ఆపుకుంటున్నారని రాజకీయ నాయకులకు భయపడే జియం వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తుంది.

## ఆదివాసీలకు క్షమాపణలు చెప్పాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అత్యంత పవిత్రమైన ఆదివాసీలు గుస్సాడీ టోపీలను బూట్లు వేసుకొని ధరించి అవమానపర్చిన సీపీఎం నాయకులు వెంటనే యావత్ ఆదివాసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం జనచైతన్య యాత్రలో భాగంగా సీపీఎం రాష్ట్ర నాయకులు రాఘవులు, వీరయ్య బూట్లు వేసుకొని గుస్సాడీ నృత్యం చేయడం యావత్ ఆదివాసీలకు అవమానించిన నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మడావి భీంరావు, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు ఆస్తక్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ అవార్డులు తలమడుగు మండలంలోని కజ్జర్ల, రుయ్యాడి, ఉండం ఉత్తమ గ్రామ పంచాయతీలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సర్పంచులు, కార్యదర్శులకు అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగితా గ్రామ పంచాయతీలు కూడా రానున్న రోజుల్లో ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీఓ దిలీప్‌కుమార్, కజ్జర్ల సర్పంచ్ మెట్టే వెంకటమ్మ, కిరణ్, రుయ్యాడి, సర్పంచ్ పోతారెడ్డి, ఉండం సర్పంచ్ పొచ్చుబాయి తదితరులు ఉన్నారు.

## జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం

జైనథ్, ప్రభాతవార్త:



శుక్రవారం జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జైనథ్ పీహెచ్‌సీ పరిధిలో పలు కార్యక్రమాలు చేపట్టారు. జైనథ్ పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ అండ్ అవేర్నెస్ సెంటర్లఓ కూడా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా వివిధ గ్రామాల్లో టీబీకి సంబంధించిన అవగాహన కోసం ర్యాలీలు చేపట్టారు. అనుమానితులైనటువంటి వ్యక్తుల నుంచి శాంపుల్స్ సేకరించారు. అదేవిధంగా టీవీ రోగులను దత్తత తీసుకొని వారికి పౌష్టికాహారం అందించడం జరిగింది. టీబీకి సంబంధించిన అవేర్నెస్ అవగాహన కార్యక్రమాలు 21 రోజులు పాటు జరుగుతాయని డాక్టర్ నయనతా అన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్ వేణు పాల్గొన్నారు.

## సమిష్టిగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

ముధోల్, ప్రభాతవార్త :



సమిష్టిగా గ్రామాలను అభివృద్ధి చేనుకుందామని ముధోల్ మండల ఎంపిడివో సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారానికి ఎన్నికైన గ్రామపంచాయతీలకు, సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఎంపిడివో సురేష్‌బాబు, ఎంపివో అమీర్‌ఖాన్ అవార్డులను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామాలలో మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, నాయకులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## బెల్లంపల్లి అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ బెల్లంపల్లి కంటి వెలుగు సెంటర్లను, శానిటేషన్, హారితహారంను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ పైన రివ్యూ మీటింగ్ రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ టాయిలెట్స్ మెయింటనెన్స్ గురించి, బస్టాండ్ ముందర నీడ ఉండేలా గ్రీన్ మ్యాట్ వెపించాలని మున్సిపల్ కమీషనర్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా 76జిఓ ఇంటి పట్టాలకు సంబంధించి అవగాహన కల్పించాలని ఎమ్మార్వో, కమీషనర్‌కు తెలియజేశారు.

## జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

మందమర్రి, ప్రభాతవార్త



శుక్రవారం మందమర్రి మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమము నిర్వహించి వివిధ థీమ్‌లలో సాధించినా ప్రగతి ఆధారంగా ప్రథమ, ద్వితీయ స్థాయి అవార్డులను ఎంపిక చేసి సంబంధిత గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులకు అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం మంగ, వేల్పుల రవి, జెడ్‌పిటిసి లౌడం రాజ్ కుమార్, వైస్ ఎంపీపీ, మండల కో ఆప్షన్ సభ్యులు, గౌరవ సర్పంచులు, ఎంపిడిఓ పి.శశికళ, భీరయ్య, ఎంపిఓ, సమస్త పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల అశోక్, ప్రధాన కార్యదర్శి నెరల్‌వార్ కృష్ణ అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, స్థానిక మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్ నిర్మల్ పట్టణంలోని స్థానిక టిఎన్జీవో భవనంలో 2023 డైరీని ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడాఉ. సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా ఉంటూ ప్రజలను చైతన్యవంతులుగా తీర్చి దిద్దాలన్నారు. జర్నలిస్టు ఫోరం డైరీని ఆయన ఆవిష్కరించి ఎంతో సమాచారాన్ని జర్నలిస్టులకు అందించారన్నారు. ఇది చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ప్రశంసించారు. మున్నూరుకాపు జర్నలిస్టులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజిక రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసల పోశెట్టి, నర్సయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దాదే వెంకట్ పటేల్, ద్యావరశెట్టి మధు, గాండ్ల రాజశేఖర్, సిరిపురం నాగరాజు, పుప్పాల శేఖర్, కుంట శ్రీనివాస్, పుప్పాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదిలో శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప 44 మందికి కళ్యాణలక్ష్మి,షాది ముబాకర్ లబ్ది దారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 వేల మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు 110 కోట్ల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ్త పథకాలను వివరించారు. బెజ్జూర్ మండలాన్ని అన్ని



రంగాల్లోనూ అభివృద్ధి పరిచినట్లు ఆయన తెలి పారు. మండ లంలో రోడ్డు రవాణా వ్యవస్థను బాగుపరిచామని, వంతెనలు కూడా పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వరకు ప్రతీ ఒక్కరు సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. కావున మండల ప్రజలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఓ ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు బశరథ్ఖాన్, మండలంలోని సర్పంచ్లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:**



ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయితో కలిసి వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా అధికారులతో త్రైమాసిక రుణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీవనజ్యోతి భీమా యోజన, సురక్షా భీమా యోజ, అటల్ భీమా యోజన కింద అర్హులైన వారిని గుర్తించి పథకాల ఫలాలను అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని సంక్షమ్త వసతి గృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఖాతాలు తెరిచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలకు నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలని, పంట రుణాలు పొందిన రైతులకు భీమా వర్తించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు రైతు రుణాలు, భీమా వర్తింపు పై దృష్టి సారించి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషిచేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల లోపు వారందరినీ నమోద చేయాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, యువతీ యువకులకు నైపుణ్యతపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మార్చి 31వ తేదీలోగా ఖాతాలు తెరిచి రాయతీ అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలనకు అనుగుణంగా బ్యాంకర్లు రుణాలు పంపిణి చేయాలని, స్వయం సహాయ సంఘాల గ్రూపులకు 100 శాతం రుణ మంజూరు జరిగే విధంగా చూడడంతో పాటు వ్యక్తిగత, స్వల్ప,దీర్ఘకాలిక రుణాలు మంజూరుపై బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమంత్రావు, వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, సంక్షేమశాఖ అధికారులు మణెమ్మ, జీవన్రావు, సత్యనారాయణరెడ్డి, షేక్ మహమ్మద్, ఏపీడీలు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు వరం

### -ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ఆడబిడ్డలకు వరమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. చింతలమానేపల్లి ఎంపీపీ కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగడుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పేదలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. నిరుపేదల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటిసి డుబ్బుల శ్రీదేవి, తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపీడీఓ మహేందర్, కాగజ్నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ డోకె రాజన్న, పార్టీ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, లబ్దిదారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ను ఆటలతో నేర్పినప్పుడు జీవితాంతం గుర్తుంటాయి

### -జిల్లా విద్యాధికారి అశోక్

**కాగజ్నగర్, ప్రభాతవార్త :**




సైన్స్‌ను ఆటలతో నేర్పినప్పుడు జీవితాంతం గుర్తుంటాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. శుక్రవారం కాగజ్నగర్ పట్టణంలోని డివిజన్ వనరుల కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తగతి విద్యార్థులకు క్రేజీ చిల్డ్రన్స్ సైన్స్ కార్నివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌ను ఆటలతో నేర్పినప్పుడు జీవితాంతం గుర్తుంటాయి అన్నారు. అనంతరం ఎల్కల మామయ్యగా ప్రతిసిద్ధి నొందిన చంద్రయ్య దాదాపు 30 ప్రయోగాలను విద్యార్థులకు ఆడుతూ ఎలా చేయవచ్చునో వివరించారు. విద్యార్థులకు సైన్ మ్యాజిక్ షోను నిర్వహించారు. మూఢ నమ్మకాలను ఎలా దూరం చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్ అధికారి కటుకం మధూకర్, మండల విద్యాధికారి భిక్షపతి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

## రైతు భీమా చెక్కు అందజేత

**కాగజ్నగర్ రూరల్,ప్రభాతవార్త :**



కాగజ్నగర్ మండలంలోని నామానగర్ గ్రామానికి చెందిన కొట్రంగి సోమయ్య అనే రైతు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమయ్య భార్య లక్ష్మి, కుమారుడు అనంతరావులకు రైతు భీమా పథకం కింద ప్రభుత్వం ఎల్ఐసీ ద్వారా మంజూరు చేసిన 5 లక్షల రూపాలయ చెక్కును శుక్రవారం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఏదైనా కారణంతో రైతు మరణిస్తే గతంలో ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా ఉండేదని ఈ క్రమంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ 'రైతుభీమా' పథకాన్ని అమలు చేస్తుండటంతో చిన్న,సన్నకారు,బడా రైతులనే తేడా లేకుండా ఏ రైతు మరణించినా బాధిత కుటుంబానికి భీమా సొమ్ము రూ. 5 లక్షలు అందడంతో అపత్కాలంలో అండగా నిల్తుందని అన్నారు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ రైతు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని ఇలాటి ప్రభుతానికి రైతులంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, తహసీల్దార్ ప్రమోద్కుమార్,మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో నూతన విద్యావిధానం కోసం పోరాడుదాం

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



భగత్సింగ్ స్ఫూర్తితో నూతన విద్యావిధానం కోసం కలిసికట్టుగా పోరాడుదామని పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు బౌరే కళ్యాణ్, జిల్లా ప్రధాన క్యాదర్శి తిరుపతిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆసిఫా బాద్ పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో విప్లవ వీర కిశోరాల భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభల సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్యవిద్యార్థి సంఘం పీడీఎస్యూ ఆధ్వర్యంలో వారిక ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షుడు గోలేటి ప్రదీప్, పట్టణ నాయకులు హరిశ్చంద్ర ప్రసాద్, సాయిరాజ్, సాయి, నితిన్, ప్రత్యూష్య, శ్రీజ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు పెద్దన్నగా కేసిఆర్

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**



ఆడపడుచులకు పెద్దన్నగా ముఖ్యమంతత్రి కేసిఆర్ ఉంటున్నారని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు.ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా మంజూరైన 89 మంది లబ్దిదారులకు శుక్రవారం రైతు వేదికలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలు అడగకుండా ఈ పథకాలను అమలు చేయడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, ఎంపీపీ సువర్ణ ఉమాజి, వైస్ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, ఎంపిటిసి సొహెల్ అహ్మద్, తుకారాం, కోఆప్షన్ షభ్యులు కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహేష్, నాయకులు మహేందర్ నాయక్, రాందాస్, సంతోష్, ఇఫాత్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లాలోని ఉత్తమ సేవలు అందించిన వారిని ప్రశంసా పత్రాలు అందించారు. ఈ పురస్కారాలు ఆదిత్య ఆస్పత్రి డాక్టర్ సాహిత్య జువాజీ అవార్డును దక్కించుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాతో చుట్టు పక్కల గ్రామాలలో టీబీ కేసులను ఎక్కువగా గుర్తించినందుకు డాక్టర్ సాహిత్య జువాజీకి వారు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. అవార్డు పొందిన వారికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, అదనపు డీఎంహెచ్ఓ సాధన, డాక్టర్లు మనోహర్, శ్రీకాంత్, విజయ సారథి పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మేస్రం జంగుబాపు**

నేరడిగొండ,ప్రభాతవార్త:

ఆదివాసీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మేస్రం జంగుబాపు అన్నారు. మండలంలోని ఈస్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద గౌడుగూడ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎంపీడీఓకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతమైన



సీసీ రోడ్ వేస్తలేరని ఆ గ్రామ ప్రజలు ఆవేనద వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎటువంటి మౌలిక సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఏదైతే సీసీ రోడ్ వేశారో ఈ సీసీ రోడ్డు 20 మీటర్ల కంటే ఎక్కువ లేదని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలో వస్తే పల్లెలు బాగుపడతాయని జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ భరోసా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మిర్జారిప్ బేగ్, బోథ్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సృజన్, గ్రామ ప్రజలు ముకుంద్‌రావు, వినోద్, నగేష్ , సార్‌మేడి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



గ్రామాలను పరిశుభ్రతగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు అస్తక్ సుభాష్ అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఇంద్రవెల్లి ఎంపీడీఓకు బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడావి భీంరావు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపక్‌సింగ్ శేకావత్, జిల్లా నాయకులు జేస్వాల్ శివకుమార్, నాయకులు దిలీప్ మోరే, రాజవర్ధన్, గెడం భారత్, ముండే రాజేశ్వర్, జైరాం పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు. శుక్రవారం పలు సమస్యలపై ట్రైబల్ వెల్ఫేర్ డీడీ దిలీప్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు కానీ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించి వారి భవిష్యత్‌ను కాపాడాలని కోరారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు భోజన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని విద్యార్థులు రోడ్ ఎక్కారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, మోహ్మద్ ముజిద్, సునీల్ పాల్గొన్నారు.

## వారసంత వేలం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే వారసంత నిర్వహణకు ఈనెల 25న వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఈఓ సంజీవరావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో గిరిజనులు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. దినసరి మార్కెట్ నిర్వహణకు రూ.30వేలు, వారసంత నిర్వహణకు రూ.50వేలు, వ్యాపార సముదాయాల నిర్వహణకు రూ.లక్ష ఇరవై వేలు డిపాజిట్ చేయాలన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, ప్రభాతవార్త:

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ మండలంలోని సాలెవాడ(బి) సర్పంచ్ మరప విజయ, వైస్ ఎంపీపీ డి.బాలాజీ కోరారు. శుక్రవారం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. కంటి సమస్యతో బాధపడే వారు కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకొని కళ్లద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:



పండుగలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ సూచించారు. శుక్రవారం ఉట్నూర్‌లోని డీఎస్పీ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అన్ని పండుగలను ప్రజలు సోదర భావంతో నిర్వహించుకోవాలని డీఎస్పీ అన్నారు. ఈకార్యక్రమంలో పోలీసు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న జైనథ్ సర్పంచ్

జైనథ్, ప్రభాతవార్త:

జైనథ్ గ్రామ పంచాయతీ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సదత్ వికాస్ పురస్కార్ 2021- 22 జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా జైనథ్ సర్పంచ్ దూమాల దేవన్న అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, జైనథ్ పీఎస్‌సీఎస్ డైరెక్టర్ ఆడెల్లు, జైనథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాస్ యాదవ్, ఎంపీఓ వెంకటరాజు, సెక్రటరీ ముజీబ్, నాయకులు గడ్డం జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## జీవితంపై విరక్తి చెంది ఒకరి మృతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మతిస్థిమితం కోల్పోయి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తలమడుగు మండల కేంద్రానికి చెందిన ఎలుగు పెద్ద అడెల్లు (51) గత సంవత్సరం కింద తలకు దెబ్బ తగిలి మతిస్థిమితం కోల్పోయి మద్యానికి బానిసై ఈ రెండు కారణాలతో జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి సమయంలో వారి భార్యకు ఉదయం పొలంలోకి వెళ్లి పత్తి కట్ట కుప్పలు కాలపెట్టేటివి ఉన్నాయని చెప్పినాయన ఉదయం లేవగానే ఇంట్లో కనిపించలేకపోయారు. చేన్లకు వెళ్లారని అనుకున్నామని, రావుల నరసారెడ్డి చేనుల్లో గల బావిలో ఒకరు పడిపోయి ఉండడంతో స్థానికులంతా బావిలో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తిగా భావించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు ఈ సమాచారాన్ని అందించగా, పోలీసులు ఆ శవాన్ని బటయకు తీసాక అక్కడే వాళ్ల భార్య వాళ్ల కుటుంబ సభ్యులు ఉండడంతో ఈయన మా భర్తని గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రిమ్స్ ఆస్పత్రిలో పని చేయని టిష్యూ ప్రాసెసింగ్ మిషన్

జైనథ్, ప్రభాతవార్త:



రిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసి టిష్యూ ప్రాసిసెంగ్ మిషన్ నాలుగు సంవత్సరాల నుంచి పని చేయడం లేదు. దీంతో గర్భసంచి ఆపరేషన్‌లు నిలిచిపోయాయి. వెంటనే రిమ్స్‌లో టిష్యూ యంత్రాన్ని బాగు చేసి బాధితులకు డి అండ్ సి టెస్ట్ తొందరగా అందేలా చర్యలు తీసుకొని పేదల ప్రాణాలను కాపాడాలని రిమ్స్ డైరెక్టర్‌ను శుక్రవారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రూపేష్‌రెడ్డి కోరారు. అయితే సానుకూలంగా స్పందించిన రిమ్స్ డైరెక్టర్ తొందరగా ప్రజలకు అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రూప్ రావు, విజయ పటేల్, జైనథ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిడుగు స్వామి, కేమేకర్ సంతోష్ పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం భక్తుల పాదయాత్ర

**- తేనేటి విందు ఏర్పాటు చేసిన బలరాం జాదవ్**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని ధార్మిక్ నగర్‌లో శ్రీరామనవమి పురస్కరించుకొని ప్రతియేట బోథ్ నియోజక వర్గంలో వివిధ మండలాలకు చెందిన శబరిమాత భక్తులు నిర్వహించే పాదయాత్రలో మాంగ్రమధ్యంలోని బలరాం జాదవ్ ఇంట్లో సేద తీరారు. లోక కళ్యాణార్థం భక్తులు కాలినడకన కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో వెలసిన శబరిమాత ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. ఎప్పటిలాగానే ఈసారి కూడా వీరికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ తన సొంత గ్రామంలో పండ్లు, మజ్జిగ, తేనేటివిందు ఏర్పాటు చేశారు. దాదాపు 400 మంది భక్తులు బలరాం ఇంట్లో సేదదీరిన తర్వాత వారితో పాటు తానుకూడా కొద్ది దూరం అడుగులో అడుగు వేశారు. శబరిమాత త చిన్న నాటి నుంచే రాముని మీద మక్కువతో పాటలు పాడేదని, రాముని మార్గంలోనే నడవాలని భక్తులకు హితబోద చేసేదని అందుకే శబరమ్మ రామ భక్తురాలిగా పేరుగాంచిందని మాట్లాడుకుంటూ వారికి వీడ్కోలు పలికారు. బలరాంకు తమపై ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన తెలంగాణ అమరవీరుల స్మారక క్రీడలు

**బెజ్జూర్, ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. ఈ




క్రీడల్లో గెలుపొందిన విజేత జట్లకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మహారాష్ట్ర జట్టుకు రూ. 51 వేలు, ద్వితీయ బహుమతి మంచిర్యాల జట్టుకు 30 వేల రూపాయల నగుదు, షీల్డులను అందించారు. ఈసందర్భంగా క్రీడల సూర్పితోతనే యువకులు జీవితంలో ముందుకు సాగాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు, బషరత్‌ఖాన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతా శిశు కేంద్రం ద్వారా స్త్రీ, శిశు సంక్షేమానికి కృషి

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**



స్త్రీ, శిశు సంక్షేమానికి మాతా శిశు కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంర్ధంలోని మాతా శిశు కేంద్రంంను వైద్యాధికారి డా॥నీరజ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రసూతి వార్డుతో పాటు పలు వార్డులు, ఆసుపత్రి పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు కేంద్రంలను ద్వారా స్త్రీ, పిల్లల సంక్షేమం కోసం మెరుగైన, ఆనణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రసవాలు ఆసుపత్రులలో జరిగే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రాథమిక ఆరెగ్య కేంద్రాలు, ప్రభుత్వా ఆసుపత్రుల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకొని వైద్యుల సూచన మేరకు పౌష్టికాహారం ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ప్రసవించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మాతా శిశు కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఆసుపత్రికి వచ్చే వారితో స్నేహపూర్వకంగా మెలగాలని తెలిపారు.

## మహిళా సంక్షేమ కోసం మహిళా ఆరోగ్య కేంద్రాలు

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామపంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య కేంద్రాన్ని ప్రోగ్రామ్ అధికారి డా॥నీరజతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లు, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యసేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా ఆరోగ్య కేంద్రాలలో భాగంగా జిల్లాలో 4 మహిళ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి మంగళవారం ఆయా కేంద్రాలలో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు యనిర్వహించి అవసరమైన మందులు అందించడంతో పాటు తీసుకోవలసిన పౌష్టికాహారంపై వివరించడం జరుగుతుందని తెలిపారు. వైద్య సేవల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే సేవల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే మహిళల పట్ల గౌరవంతో మెలగాలని, మెరుగైన సేవలు అందించాలని అధికారులు ఆదేశించారు. ఆ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥ తిప్పారపు శ్రావ్య, ఎంపిపి అనిల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను అభివృద్ధి, సంక్షేమంలో నడిపించేందుకు ముందుకురావాలి

### -జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**



బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాలను అభివృద్ధిలో ముందుంచాలని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో కాగజ్‌నగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలు ఈస్‌గాం, వంజిరి, వల్లకొండ, నాగంపేట్, దుర్గనగర్, బసంతినగర్, తదితర గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ కేటగిరిల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. . ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి, సంక్షేమంలో నడిపించేందుకు ముందుకు రావాలని అన్నారు. సర్పంచ్‌లు తమకు వచ్చిన అధికారాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవతంగా అమలు చేసేందుకు కృషిచేయాలని అన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు బాబా, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తెలంగాణ అమరవీరుల స్మారక క్రీడలు

**బెజ్జూర్, ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేత జట్లకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మహారాష్ట్ర జట్టుకు రూ. 51 వేలు, ద్వితీయ బహుమతి మంచిర్యాల జట్టుకు 30 వేల రూపాయల నగుదు, షీల్డులను అందించారు. ఈసందర్భంగా క్రీడల సూర్పితోతనే యువకులు జీవితంలో ముందుకు సాగాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు, బషరత్‌ఖాన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులు మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ సురేష్‌కుమార్

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి ఒక మెట్టు లాంటిదని చదువుపై మక్కువతో చదవాలని, కష్టపడి మంచి మార్కులు తెచ్చుకోవాలని, విద్యార్థులకు భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించారు. నేను కూడా విద్యార్థి సమయంలో ఉన్నప్పుడు చాలా కష్టపడి చదివి పైకి వచ్చానని, విద్యార్థి దశలోనే మలుపు తిరిగి మార్గం ఎంచుకోవాలని అన్నారు. కష్టపడాలని ఆ రీతిగా జీవితం మలుపు తిరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేసి ఆలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్‌ను అందజేశారు. ఎగ్జామ్ బాగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కరుణాకర్, సీఐ సాదిక్ పాషా, దీకొండ రమేష్, ఎంఈఓ సోమయ్య,సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర ప్రిన్సిపల్ బాలరాజు, సంధ్యారాణి, సుధారాణి, సంగీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డలకు అండ కళ్యాణలక్ష్మి

**కౌటాల,ప్రభాతవార్త :**



ఆడ బిడ్డలకు అండ కళ్యాణలక్ష్మి అని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 45 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లికి మొదటగా 50 వేలు, తరువాత 75 వేలు, పెరుగుతన్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని 1లక్షల116 రూపాయాలను ఇచ్చిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాల ద్వారా రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అనంతరం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ సతత్ వికాస్ పురస్కారానికి ఎంపికైన మండలంలోని మూడు గ్రామ పంచాయతీలు కౌటాల, ముత్తంపేట్, గుండాయిపేట్ సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఆశ వర్కర్లు, కార్మికులు, ఉపాధిహామీ తదితరులకు అవార్డులతో పాటు శాలువాతో సన్మానించారు.

## గిరిజనులకు రిజర్వేషన్లు పెంచాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**

జనాభా లెక్కల ప్రకారం గిరిజనుల సంఖ్య పెరిగిందని వీటి ప్రకారం వారికి రిజర్వేషన్లు పెంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్. వీరయ్య అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీపీఐ(ఎం) చేపడుతున్న జన చైతన్య యాత్ర శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్రకు పార్టీ జిల్లా శ్రేణులు, వివిధ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం అడువుల రక్షణ పేరుతో కొత్త నియమావళి తీసుకువచ్చి ఆదివాసులకు తీరని ద్రోహం చేస్తోందని ఆరోపించారు. పర్యావరణ పేరుతో కేంద్రం కొత్త నిబంధనలు తయారు చేస్తోందని , వీటి ప్రకారం 1/70, పెసా చట్టాన్ని నీరుగార్చి గిరిజనుల హక్కులు హరిస్తుందని మండి పడ్డారు. గిరిజన హక్కుల చట్టం ప్రకారం భూమి మీద వారికే హక్కులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు యాత్ర బృంద నాయకులు జయలక్ష్మి, స్కైలాబ్‌బాబు, జగదీష్, ఆశయ్య ఉమ్మడి జిల్లా ఇంచార్జి బండారి రవికుమార్, జిల్లా కార్యదర్శి రాజన్న, జిల్లా కమిటి సభ్యులు దుర్గం దినకర్, అల్లూరి లోకేష్, కార్తిక్, రాజేందర్, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల కంటి సమస్యలు దూరం

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమం జిల్లాలో విజయవం తంగా కొనసాగు తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల 11,12 వార్డులలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలను దూరం నిర్వహిస్తున్న కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 40 కేంద్రాలు ఏర్పాటు చేసి 40 బృందాలను నియమించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను నిర్శేంచిన లక్ష్యాలను సాదిస్తూ విజయవంతంగా కొనసాగుతూన్నయని తెలిపారు. ఇప్పటి వరకు 183 గ్రామపంచాయతీలు, 92 మున్సిపల్ వార్డులలో నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, 2 లక్షల 43వేల 654 మంది కంటి పరీక్షలు నిర్వహించి 48 వేల 78 మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందని, జిల్లాలో 15వేల 677 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిని చేయడం జరిగిందని తెలిపారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అవసరం ఉన్న రీడింగ్ అద్దాలతో పాటు ప్రిస్క్రిప్షిన్ అద్దాలు అవసరం ఉన్న వారికి సిఫారసు ద్వారా తెప్పించి అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 18సం॥ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥నీరజ, మున్సిపల్ కమిషనర్ రమేషన, కంటి వెలుగు శిబిరాల వైద్యులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ప్రభుత్వం తరపున శనిగల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రాంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనిగల కొనుగోలు మద్దతు ధర రూ. 5335 తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ నాటి నుండి దేశంలోనే తెలంగాణ రైతు దరిద్రం పోయిందని అన్నారు. ఏ ప్రభుత్వం చేయనటు వంటి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రైతులను ఆదుకునే ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు పాలిట దేవుడయ్యారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రైతులను ఆదుకునే కార్యక్రమం రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు శనిగల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు,సహకార చైర్మన్ ఉమా మహేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, సొసైటి సభ్యులు నగునూరి తిరుపతిగౌడ్, లక్ష్మణ్ నికోడె నాగేందర్, పుల్ల శ్రీకాంత్, సోమయ్య, గిరి ప్రసాద్, సత్తి, తిరుపతి, పోశెట్టి, వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాసరలో వరల్డ్ టీబీ డే కార్యక్రమం

**ముధోల్, ప్రభాతవార్త :**



వరల్డ్ టీబీ డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ నిర్మూలనకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆకాష్ గడ్వాలే ప్రజలకు వివరించారు. ఇందులో ల్యాబ్ టెక్నీషియన్ గణేష్ గౌడ్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎం మీరాదేవి, రాజశ్రీ, రాజ్యలక్ష్మి, రూప, అశ్విని, తిరుపతి, జయశ్రీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## -బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్

**బోథ్, ప్రభాతవార్త:**



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ అన్నారు.గుడిహత్నూర్ మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ మాట్లాడారు. బాల్యం నుంచే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలపై జరిగే అఘాయిత్యాలు జరగకుండా పోక్సో చట్టం చాలా బలంగా ఉందని వివరించారు. నేటి ప్రపంచంలో బాలురతో పాటు బాలికలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్యాహక్కు బాల వివాహాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం వసతి గృహ సముదాయాన్ని తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాది ఆడెపు హరీశ్; కుమ్మరి విజయ్‌కుమార్, ఎస్సై ప్రవీణ్, ఏఎస్సై రెహమాన్‌ఖాన్, ఎస్ఓ లావణ్య పాల్గొన్నారు.

# క్షయవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని డీఎంహెచ్ఓ రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా ఆసుపత్రి వద్ద క్షయవ్యాధి నిర్మూళన కోసం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షాలో పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, వైద్యులు సత్యనారాయణ, సునిల్‌రావు, వైద్యాద్యాధికారులు రషీద్, పవన్‌కుమార్, గంగాధర్, తిరుపతి, కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా మెమోంటో

**బోథ్, ప్రభాతవార్త:**



దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ 2021-22 ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రధానోత్సవానికి గురువారం జిల్లా స్థాయిలో బోథ్ మండలంలోని కౌట(బి) గ్రామం ఎంపిక కావడం జరిగింది. పేదరికం మెరుగైన జీవనోపాధికి పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. ఇందుకు గాను కలెక్టర్ రాహుల్ రాజ్ అడిషనల్ కలెక్టర్ డీపీఓ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కొంకటి రాధికను శాలువాతో సత్కరించి మెమోంటోను అందజేశారు.

# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**బోథ్, ప్రభాతవార్త:**



ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో తన క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రికి పలు సమస్యపై వినతి పత్రాన్ని అందజేశారు.

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ

**ముధోల్, ప్రభాతవార్త :**



తానూర్ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సుభాష్ ఆక స్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. తొలిసారి సందర్శనకు వచ్చిన ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సుభాష్‌నఉ ముధోల్ సీఐ వినోద్ రెడ్డి, తానూర్ ఎస్సై వి.విక్రమ్ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లోక కళ్యాణ్ అర్థం మార్చండి యాగంలో ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



చైత్ర నవరాత్రులను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గల శ్రీ నవశక్తి దుర్గా మాత ఆలయంలో శ్రీ రుద్ర సహిత శత చండీ మహాయాగం అత్యంత భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్న యాగ క్షతువులో భాగంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా జరుపుతున్నారు. తొలి రోజు నిర్వహించిన మహా యాగంలో ఎమ్మెల్యే జోగురామన్న సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలతో అమ్మవారిని ఆరాధించారు. ఆదిశక్తిని కొలిచారు. 108 హోమ గుండములతో యాగాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన వేద పండితుల సూచనల మేరకు యాగం జరిపి ప్రత్యేక పూజలు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ లోక కళ్యాణార్థం శ్రీ రుద్రసహిత శత చండీ మహా యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషన్ మహారాజ్, కౌన్సిలర్ దమ్మపాల్, ఎంపీపీ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్పంచ్‌లకు అవార్డులు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండల గ్రామపంచాయతీల్లో చేపడుతున్న పనులు, సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉత్తమ పురస్కారాలు అందజేసింది. గ్రామపంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులు, సేవలపై ఆన్‌లైన్ ద్వారా వివరాలు పంపించగా పోస్టల్ ద్వారా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పేరిట పురస్కారాలు ప్రశంసాపత్రాలను పంపించింది. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పురస్కారాలను అందుకున్నారు. ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్పంచ్‌లు, కార్యదర్శులకు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలను అందజేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకు 19 గ్రామపంచాయతీలకు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు లభించాయి. ఈ కార్యక్రమంలో అడెల్లి పోచమ్మ దేవాలయ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి పతాని రాధ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపిడివో సరోజ, ఎంపివో తిరుపతి రెడ్డి, ఏపివో లక్ష్మారెడ్డి, 32 గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

